RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 20 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 231



2లో

## ట్రాక్ మధ్యలో ఇరుక్కుపోయిన ట్రాలి ఆటో

## త్రిపురాంతక క్షేత్రం లో మాజీ మంత్రి శిద్దా



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీసమేతంగా గురువారం త్రిపురాంతక క్షేత్రం దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఉభయ దేవాలయాలను దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి కి ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి స్వాగతం పలికారు. అమ్మవారి వద్ద అర్చకులు ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం మాజీ మంత్రి శిద్దా,అమ్మవారి వద్ద కుంకుమ పూజ కొరకు సుమారు 0.100 గ్రాముల బరువు గల 6 వెండి చిన్న ప్లేట్స్ సమర్పించారు. మొత్తం 6 ప్లేట్స్ బరువు సుమారు 0.600 గ్రాములు ఉంటుంది అని అర్చకులు తెలిపారు.

## అశేష జనాదరణ నడుమ గడప గడపకు




5లో

## తురిమెళ్ల విద్యుత్ సబ్ స్టేషన్ ను

### ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

- త్వరలో నియోజకవర్గ పరిధిలో 5 నూతన సబ్ స్టేషన్లు ప్రారంభం
- టెండర్లు పూర్తియిన 90 రోజుల్లో సబ్ స్టేషన్ ల నిర్మాణం
- ప్రజలు, రైతుల సమస్యలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం





2లో

## స్కూటీ..ఆటో ఢీ - మహిళ మృతి




2లో

## ట్రాక్ మధ్యలో ఇరుక్కుపోయిన ట్రాలి ఆటో

అగ్ని న్యూస్,తర్లుపాడు: గుంటూరు నుంచి గుంతకల్లు వెళ్ళే రైలు మార్గం లో మార్కాపురం పట్టణానికి సమీపంలో ఉన్న తర్లుపాడు గ్రామం నుండి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారి లో గల తర్లుపాడు రైల్వే గేట్ లో ట్రాలీ ఆటో ఇరుక్కుపోయింది. దీనితో వాహనాన్ని తొలగించేందుకు స్థానికులు తీవ్రంగా శ్రమించారు.గత కొన్ని రోజుల క్రితం రైల్వే ట్రాక్ రీప్లేస్ మెంట్ కొరకు మరమ్మత్తులు చేశారు. తాత్కాలికంగా కంకరతో మరమ్మత్తులు చేశారు. దానితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ, రాకపోకలు సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు త్వరగా మరమ్మత్తులు పూర్తి చేయాలనీ వాహన దారులు కోరుతున్నారు.

## తురిమెల్ల విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,కంభం: మండలంలోని తురిమెల్ల గ్రామంలో నూతనముగా నిర్మించిన 32/11 కే.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా నూతన సబ్ స్టేషన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ తురిమెల్ల, మదారుపల్లి, నర్సిరెడ్డిపల్లి, గ్రామాల ప్రజలకు తురిమెల్ల సబ్ స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్ సమస్యలు తొలగిపోతాయాన్నారు. మన ప్రాంతం భూగర్భ జలాల మీద ఆధారపడి ఉన్న ప్రాంతం కావడంతో పైర్లు, వ్యవసాయానికి రైతులు విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నిటికీ విద్యుత్, నూతన సబ్ స్టేషన్ ల ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు, రైతులు, వివిధ రంగాల వారి సమస్యలు తీర్చడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నా అన్నారు. రాబోయే 10–15 రోజుల్లో నియోజకవర్గపరిధిలో 5 నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటు కు టెండర్లు పిలవబోతున్నట్లు తెలిపారు. 90 రోజుల్లోనే సబ్ స్టేషన్ లు పూర్తి చేయడం జరిగి ప్రయోజనం చేకూరేలా చేయడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి జగనన్న ప్రజల కోసం అన్ని విధాలా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని 63 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. వాటిల్లో ప్రజల నుండి పలు రకాల విద్యుత్ సమస్యలు రావడం జరిగిందన్నారు. వాటిలో కొన్ని పరిష్కరించడం జరిగిందని, మిగతా వాటిని కూడా పరిష్కరించాలని ఎమ్మెల్యే అన్నా విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ముందుగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటు కు సహకరించిన ముఖ్య మంత్రి జగనన్న కు, మంత్రి వర్యులు, పెద్దలు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి కి,మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస రెడ్డికి ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, పలువురు పాల్గొన్నారు.

# స్కూటీ..ఆటో ఢీ - మహిళ మృతి

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని జి. ఉమ్మడివరం దగ్గర జాతీయ రహదారిపై స్కూటీని ఆటో ఢీకొట్టింది.ఈ సంఘటనలో స్కూటీ పైనున్న మహిళ గుర్రం ప్రమీల మృతి చెందారు. ప్రమాదంలో తీవ్ర గాయాలు అవ్వడంతో హైవే అంబులెన్స్ ద్వారా త్రిపురాంతకంప్రభుత్వ వైద్యశాల చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మండలంలోని మెడపి గ్రామానికి చెందిన ఆమె గ్రామ సచివాలయం పరిధిలో ఎఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా గుట్లపల్లిలో సర్వే పూర్తిచేసుకుని తిరిగి సచివాలయం కి వెళ్లే క్రమంలో ఆటో ఢీకొని మృతి చెందారు. విషయము తెలుసుకున్న ఎస్ఐ సుమన్ సంఘటన స్థలాన్ని పరిశీలించికేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం ఎర్రగొండపాలెం వైద్యశాలకు తరలించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# పేదల ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

## - మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల






అగ్ని న్యూస్,మార్కాపురం:పేద ప్రజలకు మంచి ఆరోగ్యం అందించడం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు అని మార్కాపురం మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. పట్టణములోని 4వ సచివాలయం పరిధిలోని సాధన జూనియర్ కాలేజి నందు గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల పేదలకు మంచి జరుగుతుందని తెలిపారు.ఆరోగ్య సురక్షకార్యక్రమంలో సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎయంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి,కమిషనర్ గిరి కుమార్,డీఈ సుభానీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్,కౌన్సిలర్లు ముంగమూరి శ్రీనివాస్,పుష్పాలత కృష్ణా రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆదియోగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు అట్టల పంపిణీ

అగ్ని న్యూస్,కనిగిరి: కనిగిరి లోని వాసవి వృద్ధాశ్రమం, బాలసదనం స్కూల్ లో సేవా భారతి సౌజన్యంతో, ఆదియోగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు, పలకలు, బలపాల పాకెట్స్, టిఫిన్ బాక్స్,పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఆదియోగి ఫౌండేషన్ ప్రతినిధి బొంతల కృష్ణ మనవరాలు, ధాత్రి, మణికర్ణిక జన్మదిన సందర్భంగా, చిన్నారుల తండ్రి బొంతల దీపక్, ధర్మ పత్ని శరణ్య, వాళ్ల పెద్దమ్మ బొంతల మానస,అన్న కృష్ణ మౌలీరుద్రాన్స్, మహాదేవ్ చేతుల మీదుగా పంచటం జరిగినది.అనంతరం వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సేవా ప్రముఖ్జింకల రామ గోపాల్,కనిగిరి ఖండ సేవాప్రముఖ్ బి. శ్రీనివాసులు ఆదియోగి ఫౌండేషన్ ప్రతినిధి బొంతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22 న మెగా రక్తదాన శిబిరం




అగ్ని న్యూస్, గిద్దలూరు: పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో ఈనెల 22వ తేది ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లుగా గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్ గురువారం తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో గిద్దలూరు,కొమరోలు, రాచర్ల,బేస్తవారిపేట,కంభం మండలాల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసు సిబ్బంది రక్తదానం చేస్తారని అలానే ఎన్జీవోస్ యువకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని సీఐ దేవ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాన్ని ప్రజలు విజయవంతంచేయాలని ఆయన కోరారు

## బాణసంచా వ్యాపారులకు
## అనుమతులు తప్పనిసరి



అగ్ని న్యూస్,ఒంగోలు: దీపావళిని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా వ్యాప్తంగా బాణసంచా వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులకు డిఆర్డీ( శీలత కీలక సూచనలు జారీ చేశారు. ఒంగోలులోని డిఆర్డీఓ కార్యాలయంలో ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. దీపావళి సామాగ్రి విక్రయించేందుకు అనువైన ప్రాంతాలలో అన్ని అనుమతులు పొందిన వారు మాత్రమే వ్యాపారాలు నిర్వహించాలన్నారు. ఈనెల 19 నుండి 28వ తేదీలోగా తాత్కాలిక లైసెన్సు కోసం దరఖాస్తు సమర్పించాలన్నారు.




## జిల్లా కారాగారం సందర్శించిన జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా

అగ్ని న్యూస్, ఒంగోలు: జైలు అంతర్గత భద్రత, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన చర్యలపై జైలు అధికారులతో చర్చించేందుకు జిల్లా కారాగారాన్ని జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా గురువారం సందర్శించారు. ఆయన గుంటూరు రేంజ్ కారాగార ఉపశాఖాధికారి డా? యం.వరప్రసాద్, జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తో కలిసి ఒంగోలులోని జిల్లా జైలును సందర్శించారు. జిల్లా కారాగారం ఆవరణములను, ముద్దాయిల బ్యారక్ లను, జైలు హాస్పిటల్ తదితర అన్ని ప్రదేశాలను తిరిగి పరిశీలించారు. అక్కడ ఉన్న ఖైదీలతో మాట్లాడి వారి యొక్క నేర వివరాలు,స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. జైలులో వారికి కల్పిస్తున్న మౌళిక వసతులు, సమస్యలు, ఉచిత న్యాయసహాయం గురించి ఆరా తీశారు. అంతర్గత భద్రతపై జైలు అధికారులతో మాట్లాడి ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భద్రత లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎలాంటి భద్రతా సమస్య ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిరావాలని సూచించారు. జైలు అంతర్గత భద్రతపై, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన మంచి చర్యలపై జైలు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా కారాగారంలో ముద్దాయిలు కొరకు ఏర్పాటు చేసిన ఆసుపత్రి, మహిళాఖైదీల బ్లాక్ లు పాత భవనములు అయినందున వాటికి సంబంధించిన మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల గురించి, తగిన వసతులు ఏర్పాటుపై జైలు అధికారులతో చర్చించారు. వారి వెంట జైలు సూపరింటెండెంట్ పి. వరుణా రెడ్డి, డిస్ట్రిక్ట్ సబ్ జైలు ఆఫీసర్ వెంకట రెడ్డి, డియస్బి డియస్పి బి.మరియదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు టు టౌన్ సిఐ జగదీశ్, కారాగార వైద్యాధికారి డా?యస్.వి.యస్. బ్రహ్మతేజ, జైలర్ వి.రమేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ




అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని కేతగుడిపి పంచాయతీ పరిధిలో స్థానిక సచివాలయం దగ్గర రిలయన్స్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ ఉమాదేవి, ఎఫర్ట్ సంస్థ సంయుక్తంగా గ్రామ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేతగుడిపి సర్పంచి డి పెద్ద మస్తాన్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే అది మన చేతుల్లోనే ఉందని, గ్రామంలోని ప్రతి ఒక్క రైతు ఆర్టికల్ 73 లో భాగంగా కొన్ని ముఖ్యమైన అంశాలను పొందుపరచడం జరిగిందన్నారు.వాటిలో కొన్ని ముఖ్యమైన అంశాలను వివరించారు ముఖ్యంగా ప్రతి ఒక్క రైతు సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేయాలని, ప్రతి ఇంటి ముందు చెట్లను నాటి ఆక్సిజన్ పెంచాలని, ప్రతి ఇంటి వెనకాల కొట్టాలలో పశువులకు సంబంధించిన ఎరువును వారి వారి పొలాల్లో చల్లి పూర్తిస్థాయిలో పురుగు మందులను ఆపి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ పి గోపికృష్ణ, రైతులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఘనంగా దేవినవరాత్రి వేడుకలు





అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని నాగేళ్లముడిపి గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ పర్వత వర్ధిని అమ్మవారి ఆలయంలో ఆణువంశిక ధర్మకర్తలు శేషఫణి శర్మ, ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో దేవి నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగవ రోజు సాయంత్రం గణపతి పూజశ్రీచక్ర నవావరణం సహిత కుంకుమార్చన, మహా నివేదన నిర్వహించారు. అర్చకులు జగదీష్ శర్మ, పవన్ శర్మ వేద మంత్రోచ్చారణ తో మంగళ హారతితో భక్తకోటి జనసందోహం నడుమ అట్టహాసంగా ఉత్సవాలు జరుగుతున్నాయి.గ్రామప్రజలు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు

## అన్నపూర్ణ దేవి అలంకరణలో

# రాజరాజేశ్వరీ దేవి



అగ్ని న్యూస్,మార్కాపురం రూరల్: మండలంలోని గజ్జలకొండ గ్రామంలో శిరసనగండ్ల చంద్రశేఖర శర్మ ఉపాసకులు గా ఉన్న రాజరాజేశ్వరీ దేవి పీఠం లో గురువారం జగన్మాత అన్నపూర్ణాదేవి అవతారములో అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. అన్నపూర్ణ మాతను పూజించుట వలన వ్యవసాయదారులకు మంచి ఫలసాయము కలిగి అన్న, వస్త్రములకు లోటు రాదు అని చంద్రశేఖర్ శర్మ తెలిపారు.

# అర్చకులకు కనీస వేతనం పట్ల బ్రాహ్మణ సంఘం నేతల హర్షం



అగ్ని న్యూస్, గుంటూరు:రాష్ట్రంలోని 26 జిల్లాలలోని 1167 దేవాలలయాలలో పనిచేసే అర్చకులకు కనీస వేతనం రు.15625 అమలు చేస్తూ దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అర్చకులకు ఇచ్చిన ఎన్నికల హామీనీ అమలుపరచారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ,కార్య నిర్వహక కార్యదర్శి రెంటచింతల మధుసూదన శర్మలు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ గీతాలాపన మనందరి బాధ్యత

## - రెడ్డి సంక్షేమ సేవాసంఘం కన్వీనర్ గుంటక





అగ్ని న్యూస్,మార్కాపురం: జాతీయ గీతాలాపన లో ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి కోరారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద గురువారం ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ గీతాలాపన కార్యక్రమం లో ఆయనతో పాటు షిర్డీ సాయిబాబా దేవస్థానం కమిటీ కార్యదర్శి గోపాలుని హరిహరరావు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, పట్టణవాసులు, పరిసర ప్రాంతాలవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ తనతో పాటు, పట్టణ వాసులు, మిత్రులు, గత 29 రోజుల నుండి ప్రతిరోజు సరిగ్గా ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని గుంటక సుబ్బారెడ్డి తెలిపారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో గురువారం 30వ రోజుకు చేరిన సందర్భంగా 150 మందికి అల్పాహారం, టి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పౌరులకు జాతీయ గీతం యొక్క ప్రాముఖ్యతను గౌరవాన్ని తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈకార్యక్రమానికి మిత్రులు, పట్టణ వాసులతో పాల్గొనడం జరిగిందని తెలిపారు. రోజులో ఒక్కసారైనా జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించి దేశభక్తిని చాటుకోవాలని ఆయన కోరారు. పట్టణంలోని నడిబొడ్డులో గడియార స్తంభం వద్ద ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు వచ్చే జాతీయ గీతాలాపనలో ప్రతి ఒక్కరూ పాల్గొని మరికొందరికి తెలియజేయాలని కోరారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాగే జాతీయ గీతాలాపన లో ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు వెన్న శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, లతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం అగచాట్లు



అగ్ని న్యూస్, మార్కాపురం రూరల్: మండలంలోని బిరుదులనరవ గ్రామంలోని ఎస్ సి  కాలనీలో తాగు నీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి కోసం నానా అగచాట్లు పడుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు వారం రోజుల నుండి నీళ్లు తొలడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. దయ చేసి ప్రజా ప్రతినిధులు న్యాయం చేయవలసినదిగా వారు కోరుచున్నారు. కాగా నీటి సమస్య పై ఎంపీడీవో తోట చందన ను అగ్ని ప్రతినిధి వివరణ కోరగా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

## ఊరు..వాడ వాడలో బాబు తో నేను



అగ్ని న్యూస్, మార్కాపురం:మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను వ్యతిరేకిస్తూటీడీపీ నాయకులు చేపట్టిన బాబుతో నేను ఇంటింటికి  ప్రచారం కార్యక్రమం ఊరు ,వాడ వాడలో జరుగుతుంది. గురువారం మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి  ఆదేశాల మేరకు పట్టణం లోని  7వ వార్డ్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, బాబు అక్రమ అరెస్టు గురించి వివరిస్తూ వారి నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,పట్టణ అధ్యక్షుడు మౌలాలి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నికరంపల్లె పంచాయతీ లో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

## అశేష జనాదరణ నడుమ గడప గడపకు

అగ్ని న్యూస్, కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు గ్రామ (సచివాలయం) పంచాయతీ లో మూడవ రోజు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కార్యక్రమం లో పాల్గొన్నారు.  ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి ప్రతి గడపకు వెళ్లి లబ్ధి దారులకు జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, వారికి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు.ప్రతి గడపన మహిళలు తమ అభిమాన ఎమ్మెల్యేకి బొట్టుపెట్టి హారతులు పట్టారు. ఎమ్మెల్యే కెపి రాకతో గొట్లగట్టు ఊరినిండా ఫ్లెక్సీలు కట్టారు, దారులన్నీ పూలమయం అయ్యాయి. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పీటిసి అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ కన్వీనర్శంకరరెడ్డి,జేసీయస్ కన్వీనర్,ఎంపీటీసీలు, సర్పంచులు,మండల ముఖ్య నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కాపురం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం

మార్కాపురం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం అమ్మవారి శాల లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం దంపతులు, అమ్మవారి శాల మాజీ అధ్యక్షులు వక్కలగడ్డ మల్లికార్జున, ప్రస్తుతం కోశాధికారి రామడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.













Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)